క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఉట్నూర్‌రూరల్: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేఖానాయక్ మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.కోటి విలువల గల చెక్కులు అందించినట్లు తెలిపారు. ఎంపీపీ జైవంత్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రిమ్స్‌ను సందర్శించిన డీసీసీ అధ్యక్షుడు


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సాజిద్‌ఖాన్

ఆదిలాబాద్‌టౌన్: డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ మంగళవారం రిమ్స్‌ను సందర్శించారు. ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించారు. రోగులకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు. రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్ చిన్నమ్మ మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి సంతోష్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ


పూజలు చేస్తున్న మహిళలు

తాంసి: మండలంలోని జామిడి గ్రామంలో మంగళవారం పోచమ్మ తల్లి విగ్రహన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలో డప్పుచప్పులతో పోచమ్మతల్లి, నాంచారమ్మ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. సర్పంచ్ సరిత, ఎంపీటీసీ అశోక్, గ్రామపెద్దలు కుంట కేశవ్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, దాస్, సుభాష్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎంపీడీవో శివలాల్ మృతి బాధాకరం

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల అనారోగ్యంతో ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీవో శివలాల్ భుక్యా మృతి చెందడం బాధాకరమని ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మంగళవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్, ఎంపీవో ఆనంద్, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఆరీఫ్, ఆత్మ చైర్మన్ జిట్ట రమేశ్, నాయకులు సేవ జగదీశ్, కుమ్ర రాజు, కనక రమణ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యావ్యవస్థలో మార్పు తీసుకొచ్చి మెరిట్ ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని ఓసీ సంఘాల అధ్యక్షుడు జనగం సంతోష్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓసీ వర్గాల్లో ఉన్న పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేసి విద్యనందించాలన్నారు. సంఘం ఐక్యత, హక్కుల సాధనకు బాధ్యులు కృషిచేయాలని కోరారు. కార్యవర్గ ప్రమాణస్వీకారం ఏప్రిల్ 9న ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు ప్రఫుల్ వరేు, సంఘ బాధ్యులు అశ్విన్‌కుమార్, మల్లారెడ్డి, మహేశ్, నిఖిల్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నార్నూర్: తెలంగాణలో గల 23 ఏకలవ్య గురుకుల పాఠశాలలో 2023–24 సంవత్సరానికిగాను ఆరో తరగతిలో గల 60 సీట్లకుగాను, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన ఖాళీల సీట్ల భర్తీకి ప్రవేశాలకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉపేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 తేదీవరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. వివరాల కోసం httpd:// fastses. telangana. gov. in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

భవన నిర్మాణాలెప్పుడో?

- ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు కేటాయించినా..మంజూరు కాని నిధులు
- ఇరుకు గదుల్లో నిర్వహణ
- కనీస వసతులు కరువు


బీసీ వసతి గృహంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్

నార్నూర్: పాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలతోపాటు మండలాలు ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా గాదిగూడ మండలం ఆవిర్భవించింది. ఏళ్లు గడుస్తున్నా మండలంలో సమస్యలు అపరిష్కృతంగా మారాయి. ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు లేవు. సొంత స్థలాలు కేటాయించినా నిర్మాణాలకు నిధులు మంజూరు చేయలేదు. దీంతో కార్యాలయాలు ఇరుకు గదిలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరైన వసతులు లేకుండా పోయాయి. పోలీస్ స్టేషన్ బీసీ వసతి గృహంలో నిర్వహిస్తున్నారు. సౌకర్యాలు లేక పోలీసులు విధులు నిర్వహించాలన్నా కష్టంగా మారుతోంది. తహసీల్దార్, ఐకేపీ, వ్యవసాయ శాఖ, పశువైద్యశాల కార్యాలయాలు ఇరుకు గదిలో నిర్వహిస్తున్నారు. ఏదైన సమావేశం నిర్వహించాలంటే గదిలో ఐదు కుర్చీలు పెట్టే పరిస్థితి లేదు. పశువైద్య ఆస్పత్రి ఒక గదిలో నిర్వహిస్తుండడంతో మందులు పెట్టుకోవడానికి ఇబ్బందిగా మారింది. మండలంగా ఏర్పడి నాటి నుంచి సరైన నెట్ సౌకర్యం లేదు. దీంతో ఇటు రైతులు, అటు విద్యార్థులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందడం లేదు. ఎంఈవో లేక విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది. ప్రస్తుతం ఎంఈవో ఇన్‌చార్జిగా ఉండడంతో పర్యవేక్షణ అంతంత మాత్రమే. మండలం ఉమ్మడి మండలం పరిధిలో ఉండడంతో శాఖపరంగా ఇబ్బంది తప్పడం లేదని ప్రజలంటున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కొత్త మండలంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా..



ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు కేటాయించాం. సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌ల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తా. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా. – అడ చంద్రకళ రాజు, ఎంపీపీ

పాఠశాల వార్షికోత్సవం


ప్రశంసపత్రం అందజేస్తున్న ఈశ్వరిబాయి


పరామర్శిస్తున్న ఈశ్వరిబాయి

ఉట్నూర్‌రూరల్: మండంలోని సాలెగూడ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి ప్రశంసపత్రాలు అందజేశారు. ఎంపీపీ జైవంత్‌రావు, పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్, హెచ్‌ఎం మోతీరాం, ఉపాధ్యాయులు శంకర్, ఎస్‌ఆర్పీ జంగు హాజరయ్యారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇంద్రవెల్లి: మండలంలోని హీరాపూర్ గ్రామానికి చెందిన అమరవీరుల ఆశయసాధన కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావ్ కూతురు మల్లేశ్వరి రెండు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మల్లేశ్వరి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయస్సులో మృతిచెందడం బాధాకరమన్నారు.

సరుకులు, దుప్పట్లు అందజేత

ఇచ్చోడ: మండల కేంద్రంలోని నవయువ కాలనీలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. బాధిత నర్సమ్మను కుమ్ర ఈశ్వరిబాయి పరామర్శించి సరుకులు, దుప్పట్లు అందజేశారు. కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు. ఆమె వెంట రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు నీలబాయి, డిప్యూటీ తహసీల్దార్ జాదవ్‌రామారావు, నాయకులు కళ్లెం దయకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి



కప్పర్ల పాఠశాలలో విద్యార్థులకు పరీక్షప్యాడ్లు అందజేస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

తాంసి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదిలాబాద్ ఆర్డీవో రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని కప్పర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి 2023 బ్యాచ్ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆర్డీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీవోను గ్రామస్తులు, విద్యార్థులు సన్మానించారు. సర్పంచ్ సదానంద్, ఎంపీటీసీ సంతోష్, హెచ్‌ఎం కిష్టన్న, చైర్మన్ సునీత, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, ఉపాధ్యాయులు విలాస్‌గౌడ్, సంతోష్ గ్రామ పెద్దలు ఉన్నారు.

- తాంసి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2023 విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ కృష్ణ తన వంతుగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పవన్, శ్రీనివాస్, అమరేందర్ ఉన్నారు.

బోథ్: విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంఈవో భూమారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు. అదేవిధంగా పొచ్చర గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఇచ్చోడ గ్రామానికి చెందిన నిమ్మల సంతోష్‌రెడ్డి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు ముత్యాలిబాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్షల సామగ్రిని అందించిన సొసైటీ సభ్యులను ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావు అభినందించారు. పాఠశాల ప్రత్యేకాధికారి మల్లిక ఉన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని జెడ్పీ సెకండరీ, వాఘాపూర్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష, ప్యాడ్లు, స్కేల్, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు, ఫౌండేషన్ అధ్యక్షుడు నిఖిల్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్

- ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్

తాంసి: రాష్ట్రంలో వచ్చే ఆరునెలల్లో ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చని, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ పేర్కొన్నారు. మండలంలోని అంబుగాం గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మండల కేంద్రం నుంచి అంబుగాం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కుమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం కప్పర్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువా కప్పారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్, పార్టీ కన్వీనర్ అరుణ్, సర్పంచ్ తుర్పాబాయి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు చందర్ రెడ్డి, మహేందర్, సర్పంచులు కృష్ణ, శంకర్, వెంకన్న, భారత్, శ్రీనివాస్, నాయకులు రమణ, లింగారెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

ప్రతి గింజను కొంటాం

సిరికొండ: రైతులు పండించిన ప్రతి పంట గింజను ప్రభుత్వం కొంటుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. మండల కేంద్రంలో సిరికొండ సిరిసందల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోర్బండ్ బాలాజీ, సర్పంచ్ ఓరగంటి నర్మద, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల అశోక్, సిరికొండ సిరి సంపదల అధ్యక్షుడు గోర్బండ్ ప్రకాశ్, ఎంపీటీసీ ఫర్వీన్ బేగం, పోన్న ఎంపీటీసీ సూర్యకాంత్ పాల్గొన్నారు.

యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా రవి


నియామకపత్రం అందజేస్తున్న మాజీ స్పీకర్ మధుసూదనచారి

ఆదిలాబాద్‌అర్బన్: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదిలాబాద్‌కు చెందిన కనపర్తి రవి నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.కృష్ణమాచారి ఆదేశాలు జారీ చేశారు. కాగా, అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనచారి సమక్షంలో మంగళవారం నియామకపత్రాన్ని అందించారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం

బోథ్: బోథ్ బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వామన్‌రావ్ దేశ్ పాండే, కార్యదర్శిగా పంద్రం శంకర్, ఉపాధ్యక్షులుగా రూపేందర్ సింగ్, జాయింట్ సెక్రెటరీగా ధమ్మపాల్, ట్రెజరర్‌గా ఆడెపు హరీశ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా విజయ్‌కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సుభాష్ తెలిపారు.

వడూర్ వీడీసీ నూతన కమిటీ ఎన్నిక

నేరడిగొండ: వడూర్ వీడీసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేందర్, ఉపాధ్యక్షుడిగా రాఘవులు, సభ్యులుగా భూషణ్, సోమన్న, సురేందర్, రామంచ రాజేశ్వర్, కూన సురేశ్, బామని శంకర్, షేక్ ముఖ్తియార్, లింగన్న, మంగలి స్వామి, రాములు తదితరులను ఎన్నుకున్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం


బేల: బహుమతి ప్రదానం చేస్తున్న నర్సమ్మ

బేల: ప్రతిఒక్కరూ చిరుధాన్యాలు తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ జైనథ్ ప్రాజెక్టు ఏసీడీపీవో నర్సమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సైద్‌పూర్‌లోని పోషణ పక్షోత్సవంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీంతో పాటు గర్భిణులు సీమంతం, పోషకాహార ప్రదర్శనలు నిర్వహించారు. చిరుధాన్యాలతో ప్రయోజనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, సర్పంచ్ రాథోడ్ సుమన్‌బాయి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉట్నూర్: స్థానిక ఏకలవ్య ఫౌండేషన్ పాఠశాలలో కిశోర బాలికలకు చిరుధాన్యాలపై ఐసీడీఎస్ సీడీపీవో వినూత్న అవగాహన కల్పించారు. దంతన్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు అనురాధ, ఆర్బీవో గంగాధర్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, కో ఆర్డినేటర్ పురుషోత్తం ఉన్నారు. చాందూరి పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సీడీపీవో వినూత్న, సూపర్‌వైజర్ లింగమ్మ, కో ఆర్డినేటర్ పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంతోపాటు మాన్కాపూర్ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇన్‌చార్జి సీడీపీవో ఉమదేవి మాట్లాడారు. చిరుధాన్యాలతోనే పోషకాహారం లభిస్తాయన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.

ఆదిలాబాద్‌టౌన్: సుందరయ్యనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. టీచర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: జవహర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ వారికి వాయినాలు అందించి చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ జాదవ్ సునీత, కార్యదర్శి రాందాస్, అంగన్‌వాడీ కార్యకర్త సంగీత, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరఅభ్యాసం కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, సునీత, లక్ష్మి ఉన్నారు.

బీటీ నిర్మాణాలకు నిధులు మంజూరు

బోథ్: నియోజకవర్గంలోని తాంసి, బజార్‌హత్నూర్ మండలాల్లో గిరిజన గ్రామాలకు మంగళవారం బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ. 20 కోట్ల 97 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ పేర్కొన్నారు. బజార్‌హత్నూర్ మండలం కాండ్లి నుంచి మొహద వరకు రూ.కోటి 80 లక్షలు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కొత్తపల్లె వరకు రూ.కోటి, గులాబ్‌తండా నుంచి ఏస్‌పూర్ వరకు రూ.కోటి, వజ్జాపూర్–గోపాల్‌పూర్ వరకు రూ.కోటి 20 లక్షలు మంజూరయ్యాయి. తాంసి మండలం బండల్‌నాగాపూర్–పొన్నారి వరకు రూ.3 కోట్ల 37 లక్షల 50 వేలు, బండలనాగపూర్–జామిడి ఎక్స్‌రోడ్డు వరకు రూ.కోటి 90 లక్షలు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గిరిగాం మీదుగా ఖైరిగూడ వరకు రూ.3 కోట్లు, సావర్గాం నుంచి వడ్డాడి వరకు రూ.4 కోట్ల 12 లక్షల 50 వేలు, వడ్డాడి–తాంసి వరకు రూ.2 కోట్ల 10 లక్షలు, తాంసి–కుచులాపూర్ ధ్యాన మందిరం వరకు రూ.కోటి 47 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ఎంపీ నగేశ్ కృషితోనే..

బోథ్: మాజీ ఎంపీ నగేశ్ కృషితోనే నియోజకర్గంలోని రోడ్లకు నిధులు మంజూరైనట్లు బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బందారు శ్రీధర్ రెడ్డి అన్నారు. గతేడాది నవంబర్ 28న గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారన్నారు. ఈ మేరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం నిర్వహిస్తున్న రాజారాం, తదితరులు

బజార్‌హత్నూర్: మండలంలోని కొత్తపల్లి, కాండ్లి, మోహద, గులాబ్‌తాండ, ఏసాపూర్ గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరుపై బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజారాం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌తోపాటు లక్ష్మణ్, సాయన్న, జగదీశ్, శేఖర్, ప్రకాశ్, జాంసింగ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సొసైటీ ద్వారా రైతులకు వడ్డీలేని రుణాలు

నేరడిగొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు వడ్డీ లేని రుణాలను అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని సంఘం చైర్మన్ సాబ్లే కిశోర్ అన్నారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సభ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సొసైటీ పరిధిలోని రైతులకు సమాచారం అందించడం లేదని పీఏసీఎస్ డైరెక్టర్ ఆడె వసంత్‌రావు చైర్మన్, సీఈఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతసేపు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఖర్చుల వివరాలను వివరించారు. దీర్ఘకాలిక రుణాలు, వ్యక్తిగత రుణాల వసూళ్లు కొత్త రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2023–24 వార్షిక అంచన బడ్జెట్‌పై చర్చించారు. 2023 ఆడిట్ నివేదికను అందరి ముందు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులతో పాటు వ్యాపారులకు సైతం రుణాలు అందిస్తున్నామని అన్నారు.

ఆయుష్ హెల్త్ కిట్, రాగి లడ్డూ పంపిణీ

బేల: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు మంగళవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుష్ హెల్త్ కిట్, రాగి లడ్డూలు పంపిణీ చేశారు. సంప్రదాయ వైద్య విధానం, ఆరోగ్య అవగాహనపై విద్యార్థినులకు మండల ఆయుష్ వైద్యాధికారి అనిత వివరించారు. ఫార్మసిస్ట్ సుమన్, విద్యాలయం ప్రత్యేక అధికారి గేడాం నవీన, సీఆర్టీలు, సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ: మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు వనజ కోరారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఏపీఎం ఉత్తమ్‌తో కలిసి గ్రామ సంఘాల ప్రతినిధులతో సమీక్షించారు. సీసీలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు తైబజార్ వేలం

గుడిహత్నూర్: మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్ వేలం పాటను బుధవారం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి రాందాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ వేలానికి ఆసక్తి ఉన్న ఎస్టీ అభ్యర్థులు పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి శనగ కొనుగోళ్లు

బజార్‌హత్నూర్: ఎంపీడీవో కార్యాలయం ముందు గల మైదానంలో బుదవారం నుంచి శనగ కొనుగోళ్లు ప్రారంభిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న యాదవ్ తెలిపారు. గ్రామాల రైతులు ఆయా తేదీల్లో శనగలు తీసుకరావాలని పేర్కొన్నారు.

వారసంత వేలం

బేల: మండలకేంద్రంలో 2023–24 సంవత్సరానికి వారసంత నిర్వహణకు వేలం పాటను బుధవారం నిర్వహించనున్నట్లు కార్యదర్శి సురేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనేవారు ముందుగానే రూ.50 వేల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ వేలంలో పాల్గొనాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నేరడిగొండ: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సీడీపీవో సౌందర్య అన్నారు. మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో కిశోర బాలికల్లో రక్తహీనత, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై మంగళవారం అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, వైద్యసిబ్బంది హరికుమార్, పోషణ్ అభియాన్ అధికారి శివాజీ, సూపర్‌వైజర్ మంజుల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, పిల్లలు పాల్గొన్నారు.

వారసంత వేలం రద్దు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారసంత వేలం మళ్లీ రద్దయింది. సర్పంచ్ కోరెంగా గాంధారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన వేలం పాటకు ముగ్గురు వ్యాపారులు హాజరయ్యారు. రూ.6 లక్షల 15 వేలకు ధర రావడంతో వేలాన్ని వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. కాగా, రోజువారి సంతకు వేలం నిర్వహించగా చౌహాన్ విజయ్‌కుమార్ రూ.3లక్షల 62 వేలకు దక్కించుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఉన్న నాలుగు వ్యాపార సముదాయల వేలానికి ఇద్దరు వ్యాపారులు రావడంతో రద్దు చేశారు. వాయిదా వేసిన వారసంత, వ్యాపార సముదాయాలకు ఈనెల 31న నిర్వహించే వేలం నిర్వహిస్తామని డీఎల్పీవో భిక్షపతిగౌడ్ తెలిపారు. ఎంపీవో సంతోష్, ఈవో సంజీవ్‌రావ్, వ్యాపారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు, సర్పంచ్ ఓరగంటి నర్మద మంగళవారం ప్రారంభించారు. ఎంపీవో హతుల్ కుమార్, ఎంపీటీసీ ఫర్వీన్ లతీఫ్, ఉప సర్పంచ్ తోకల చిన్నరాజన్న, మాజీ సర్పంచ్ పెంటన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశ కర్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

బోథ్: గత ఫిబ్రవరిలో 4న నిర్వహించిన సీవీ రామన్ ఒలింపియాడ్ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన నాగభూషణం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 3వ తరగతికి చెందిన ధనలక్ష్మి జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. అదేనెలలో 11న నిర్వహించిన స్టేట్ లెవల్ పరీక్షలో 1వ తరగతి నుంచి షేక్ షఫియా జిల్లా ప్రథమ ర్యాంకు, 2వ తరగతి నుంచి జటాల మోక్షిత్ జిల్లా ప్రథమ ర్యాంకు, మెరుగు ప్రతీక్ష రెడ్డి జిల్లా స్థాయి 2వ ర్యాంకు, 5వ తరగతి నుంచిడి కుంట సుహాసిని రెడ్డి జిల్లా స్థాయి రెండవ ర్యాంకు సాధించారు. వీరికి ఏప్రిల్ 16న బహుమతులు అందిస్తారని కరస్పాండెంట్ కిశోర్ తెలిపారు.

హరినామా సప్తాహం ప్రారంభం

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని అతి పురాతన శివాలయం వద్ద మంగళవారం నుంచి శివ అఖండ హరినామా సప్తాహం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపాల్ అగ్రవాల్ మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించే సప్తాహంలో ప్రవచనాలు, రాత్రిళ్లు ప్రముఖులతో కీర్తనలు ఉంటాయన్నారు.

శిశుమందిరాలు సాంస్కృతిక మందిరాలు


మాట్లాడుతున్న బలరాం జాదవ్

నేరడిగొండ: సరస్వతి శిశు మందిరాలు సాంస్కృతిక మందిరాలని ప్రధాన కర్త సూర్యనారాయణ, తెలంగాణ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి తన వంతుగా రూ.5వేలను పాఠశాల ప్రధాన చార్యులు మీనకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి జాదవ్ బలరాం తన ఒక నెల వేతనం విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, ఎంఈఓ భూమారెడ్డి, ఎఫ్‌ఆర్వో గణేశ్, ఎస్సై సాయన్న, వీడీసీ చైర్మన్ రవిందర్ రెడ్డి, రాజేశ్వర్, రాజనర్సయ్య, సంతోష్ గౌడ్, సంతోష్ సింగ్ పాల్గొన్నారు.